# బీమ్ ఫైబర్ నెట్100 ఎంబీపీఎస్ ప్లాన్




**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** టీమ్ ఫైబర్ హైదరాబాద్‌లో యాక్ ఫైబర్ నెట్‌గా కానున్నది. ఈ విషయాన్ని యాక్ట్ గ్రూపు సిఈఒ బాల మల్లాది సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో తెలిపారు. బ్రాండ్ టీమ్ ఫైబర్, యాక్ట్ ఫైబర్ నెట్‌గా పరివర్తన చెందడం కంపెనీకి సమగ్ర జాతీయ బ్రాండ్‌గా తీర్చిదిద్దడంలో ఓ మలుపురాయి అన్నారు. భారతదేశంలో ఇంటర్నెట్ వినియోగాన్ని ముందుకు తీసుకెళ్లడంలో యాక్ట్ అగ్రస్థానంలో ఉందన్నారు. మార్కెట్ పెంచడంలోనే గాకుండా, ఆన్‌లైన్ యూజర్ ప్రవర్తనలో మార్పు తీసుకురావడం, మాధ్యమాన్ని పొందడంలో యూజర్ అనుభూతి చెందడం మెరుగుపర్చడంలోలోనూ యాక్ట్ ముందంజలో ఉందన్నారు. టీమ్ టెలికాం ప్రయివేట్ లిమిటెడ్ అనేది యాక్ట్ యొక్క 100శాతం అనుబంధ సంస్థ అని 2009లో యాక్ట్ దీన్ని స్వాధీనం చేసుకుందన్నారు. అప్పటి నుంచి ఈ గ్రూపు అత్యాధునిక సాంకేతిక వినియోగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. అత్యుత్తమ వృత్తి నైపుణ్యాలు గల బృందం నిర్వహణలో ఉంటూ హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో వినియోగదారుల అనుభూతిని పరివర్తంప జేసిందన్నారు.